


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఫిబ్రవరి 28 2025 | సంపుటి :0 | సంచిక : 137 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

### యాదగిరిగుట్టలో మార్చి 1 నుంచి బ్రహ్మోత్సవాలు



2

### 'కుంభమేళాలో అసౌకర్యానికి గురైతే క్షమించండి'.. భక్తులకు మోదీ సందేశం



2


- కుంభమేళా ముగింపును పురస్కరించుకొని ప్రధాని మోదీ ప్రజలకు సందేశమిచ్చారు. భక్తులు ఎవరైనా అసౌకర్యానికి గురై ఉంటే క్షమించాలని కోరారు.

### ముగిసిన 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు.. అత్యధికంగా పెద్దపల్లిలో పోలింగ్..



2

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: సీఎం రేవంత్‌రెడ్డి



- తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం:
- హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.
- ప్రభుత్వ పాలనలో ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి భారీగా పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు.
- ఉద్యోగ కల్పనలో తెలంగాణ దేశంలో నంబర్ వన్‌గా ఉందన్నారు.

హైదరాబాద్: దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డివి అంతులేని అబద్ధాలు..

# ఎమ్మెల్సీ కవిత ఫైర్



- రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలు చెబుతున్నారు. నెలకు రూ 6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్ధాలు చెబుతున్న సీఎం.. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదు. మరి 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు..? అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలి.

అబద్ధాలు పదేపదే చెబితే నిజమవుతాయేమోనన్న భ్రమలో సీఎం ఉన్నారు. రాష్ట్ర ఆదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు. ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారు. కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదు. మరి ఈ అబద్ధపు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు..? ఎవరిని మభ్యపెట్టడానికి చెబుతున్నారు..? అని కవిత ప్రశ్నించారు.

2లో



2లో

### ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు సీఎం రేవంత్ నిరూపించాలి: కిషన్‌రెడ్డి సవాల్

- హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నది కిషన్ రెడ్డే అని ఆరోపించారు.
- కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు జరిగితే రేవంత్‌కు పేరు వస్తుందనే అడ్డుకున్నారు అని వ్యాఖ్యానించారు.
- అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెప్పించాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లదేనన్నారు.
- వారు సహకరించకపోతే తెలంగాణను వదిలి గుజరాత్ లేదా మరో రాష్ట్రానికి వెళ్లిపోవాలని వ్యాఖ్యానించారు.
- నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే కిషన్ రెడ్డినే గౌరవించి, ఊరూరా ప్రచారం చేస్తానని అన్నారు.

# ఎస్ఎల్‌బీసీ ఘనటపై సీఎం బాధ్యతారాహిత్యం



- సహాయక చర్యల్లో ఘోరంగా వైఫల్యం
- ప్రచారాల మీద ఉన్న శ్రద్ధ.... ప్రాణాల మీద లేదు
- హెలికాప్టర్ షోలకే సీఎం పరిమితం : మాజీ మంత్రి హరీశ్‌రావు

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎస్-ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లే ముందు హైదరాబాద్ హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎస్-ఎల్‌బీసీ ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయాన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయిందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించినట్టు కనిపిస్తుందన్నారు. వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది అని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు. పైనుంచి హెలికాప్టర్‌లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా, ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదని తెలిపారు. వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనదని.. క్షణం కూడా చాలా విలువైనదని తెలిపారు.

2లో

# పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

- నిపుణులను సంప్రదించకుండానే ఎస్ఎల్‌బీసీ పనులు
- ఎస్ఎల్‌బీసీ ఘనటకు సీఎం రేవంత్‌దే పూర్తి బాధ్యత : కేటీఆర్

సీఎంకు ఏపని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరోపణలు



చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రాజెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభించారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకోవడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మానుకుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో 8 కార్మికులు చిక్కుకున్న ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను నిందించడంపై కేటీఆర్ స్పందించారు.

2లో

# సంపాదకీయం

## హిందీ పెత్తనం కాదు, భాషా వైవిధ్యం కావాలి

త్రిభాషా సూత్రంపై మరోసారి విస్తృత రాజకీయ చర్చకు పరిస్థితులు పక్వమవుతున్నాయి. విద్యారంగ వాస్తవాలను నిశితంగా పరిశీలిస్తే ఏక భాషా విధానమే అమలవుతున్నట్లు స్పష్టమవుతుంది. ఆంగ్ల భాషలోనే విద్యా బోధన జరగాలన్న నిశ్చిత భావన సహజ వివేకానికి, విద్యపై విజ్ఞుల దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. మరింత ఘోరమైన విషయమేమిటంటే భాషా వైవిధ్యం నుంచి ఏక భాషా స్వామ్యానికి తిరోగమించడాన్ని రాజ్యవ్యవస్థే ప్రోత్సహించడం, పైగా ఆ తిరోగతిని ఆధునికతగా ప్రస్తుతించడం జరుగుతోంది!

పాఠశాల బాలలకు మూడు భాషలు బోధించాలన్న విధానం అధికారికంగా త్రిభాషా సూత్రంగా సుప్రసిద్ధమయింది. 1968లో ఈ సూత్రానికి సర్వజనామోదం లభించింది. ఈ ప్రకారం పాఠశాల బాలలకు 'హిందీ భాషా రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీషు, ఆధునిక భారతీయ భాష (ఏదైనా ఒక దక్షిణాది భాష)ను బోధించాలిబీ హిందీయేతర రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీషు ప్రాంతీయ భాషను బోధించాలి'. దక్షిణ భారతావనిలో హిందీ వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ త్రిభాషా సూత్రం ఆమోదం పొందింది. తొలుత రాధాకృష్ణన్ కమిషన్ (1948) ప్రతిపాదించిన ఈ త్రిభాషా సూత్రాన్ని విద్యావేత్త కొఠారి నేతృత్వంలోని తొలి విద్యా కమిషన్ అంగీకరించింది. దరిమిలా 1960లు, 1980ల్లో కేంద్రం రూపొందించిన ప్రథమ, ద్వితీయ జాతీయ విద్యా విధానాలలో ఈ త్రిభాషా సూత్రం భాగమయింది.

త్రిభాషా సూత్రానికి హేతుబద్ధమైన ప్రాతిపదికలు ఉన్నాయి. భారత్‌లో అనేక భాషలు మాట్లాడతారు. ఒకటి కంటే ఎక్కువ భాషలలో మాట్లాడే వ్యక్తులు, జన సముదాయాలు అనేకమున్నాయి. సమున్నతమైన బహు భాషా సంస్కృతి వర్ధిల్లుతున్న దేశం మనది. భారతీయ అస్తిత్వంలో భాగమై భారతీయతను విశిష్టంగా నిర్వచిస్తున్న భాషా వైవిధ్యం కొనసాగేందుకు, ఆ భాషా బాహుళ్యాన్ని ప్రోత్సహించేందుకు మన విద్యా వ్యవస్థ ఒక ప్రధాన ఆలంబన కావాలి. బహు భాషల్లో విద్యాభ్యాసం ఆలోచనాశీలతను, చింతనాశక్తిని, సృజనాత్మకతను, విద్యాభివృద్ధికి, సామాజిక సహనానికి విశేషంగా తోడ్పడగలదనేందుకు శాస్త్రీయ రుజువులు ఉన్నాయి. మరి బహుభాషా సంస్కృతిని ప్రోత్సహించేందుకు, పరిపుష్టం చేసేందుకు త్రిభాషాసూత్రంను అమలుపరచడం కంటే మరో మేలు మార్గం మరేముంది? బాలలు అంచెలంచెలుగా మూడు కంటే ఎక్కువ భాషలు నేర్చుకోవాలని, ఎన్ని భాషలు అదనంగా నేర్చుకుంటే మాతృభాష, ద్వితీయ భాషలో ప్రావీణ్యాలను పెంపొందించుకోవడం సులభతరమవుతుందని, అధ్యయన ప్రగాఢత సమృద్ధమవుతుందని భాషావేత్తల, విద్యావేత్తల బృందం ఒకటి స్పష్టంగా చెప్పింది.

మరి ఇప్పుడు త్రిభాషా సూత్రం ఎందుకు వివాదాస్పదమవుతోంది? జాతీయ విద్యా విధానం%-%2020ని అమలుపరిచేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖంగా లేక పోవడంతో ఆ రాష్ట్రానికి సర్వ శిక్షా అభియాన్ కింద ఇవ్వవలసిన నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. జాతీయ విద్యా విధానాన్ని అమలుపరిచి తీరాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ నిరాకరిస్తున్నారు. తమ పార్టీ మొదటి నుంచీ త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ వస్తోందని స్టాలిన్ అంటున్నారు.. తమ రాష్ట్రం ఎప్పుడూ పాఠశాల బాలలకు రెండు భాషల%-% తమిళం, ఆంగ్లం%-% బోధిస్తుందని ఆయన అన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారం పాఠశాల విద్యలో మూడో భాషను కూడా బోధించి తీరాలన్నది హిందీ భాషను తమపై రుద్దేందుకు ఒక సాకు మాత్రమేనని ఆయన విమర్శించారు. స్టాలిన్‌తో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విభేదిస్తూ తమిళనాడు ప్రభుత్వం రాజ్యాంగానికి నిబద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. త్రిభాషా సూత్రం విషయంలో తాము కట్టుబడి ఉండాల్సిన యుక్తమైన రాజ్యాంగ అధికరణ, నిబంధన ఏమిటో చెప్పాలని కేంద్రమంత్రిని తమిళనాడు ముఖ్యమంత్రి అడిగారు. భావోద్వేగపూరితమైన వాద ప్రతివాదాలివి. అందునా వచ్చే ఏడాది తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు పునః ప్రారంభమయినప్పుడు ఈ భాషా ఘర్షణ పార్లమెంటు లోపల, బయటా మరింత తీవ్రమయ్యే అవకాశమున్నది. త్రిభాషా సూత్రాన్ని ఆక్షేపించేందుకు, అనుమానించేందుకు డిఎంకె ప్రభుత్వానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాఖ్య పాలనా విధానాన్ని తరచు ఉల్లంఘిస్తోంది. తమిళనాడు రాష్ట్ర గవర్నర్ భారతీయ జనతా పార్టీ పక్షాన నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను మోదీ సర్కార్ పదే పదే అక్రమంగా వినియోగించుకుంటుంది. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌ల నియమాకాలకు యూజీసీ కొత్త మార్గదర్శక సూత్రాలు ఇందుకొక తాజా ఉదాహరణ. విద్యా విధానాల అమలు విషయంలో, అందునా బోధనా మాధ్యమం వంటి సున్నితమైన విషయమై రాష్ట్రాలు తమ నిర్దేశాలను పాటించేలా కేంద్ర నిధుల మంజూరును ఒక సాధనంగా ఉపయోగించుకోవడమనేది సమంజసమైన పాలన కాదు, కాబోదు. ఎందుకంటే అది రాజ్యాంగ విరుద్ధమైనది. సమాఖ్య స్ఫూర్తిని ఉల్లంఘించేది.

సరే, మోదీ ప్రభుత్వ జాతీయ విద్యా విధానంతో అనేక సమస్యలు ఉన్నాయి. త్రిభాషా సూత్రం వాటిలో ఒకటి మాత్రమే. ప్రథమ, ద్వితీయ జాతీయ విద్యా విధానాలలో భాగంగా ఉన్న త్రిభాషా సూత్రాన్ని జాతీయ విద్యా విధానం%-%2020 కూడా పునరుద్ఘాటించింది. వాస్తవానికి మోదీ సర్కార్ జాతీయ విద్యా విధానం హిందీని ప్రస్తావించకపోవడం ద్వారా త్రిభాషా సూత్రాన్ని అస్పష్టపరిచింది. ఈ ప్రకారం ఒక రాష్ట్ర ప్రభుత్వం తాను ఎంపిక చేసిన ఏ మూడు భాషలనైనా పాఠశాల బాలలకు బోధించవచ్చు. అయితే ఆ మూడు భాషలలో రెండు తప్పనిసరిగా దేశీయ భాషలు అయివుండాలి. ప్రాచీన భాషలు అయిన సంస్కృతం, తమిళంను ఆ రెండు దేశీయ భాషలలో భాగంగా పరిగణించవచ్చు. ఈ దృష్ట్యా తమిళనాడు ప్రభుత్వం కోరుకుంటే, తమిళంతో పాటు మళయాళం, తెలుగు, కన్నడ భాషలలో ఒకదాన్ని, ఆంగ్ల భాషను బోధించవచ్చు. త్రిభాషా సూత్రం ప్రకారం తమిళం, ప్రాచీన తమిళం, ఆంగ్ల భాషను బోధించవచ్చు. హిందీ భాషను రుద్దుతారనే భయం లేకుండా తమిళనాడు ప్రభుత్వం నిరాటంకంగా త్రిభాషా సూత్రాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు.

ఈ వాస్తవాల దృష్ట్యా తమిళనాడు ముఖ్యమంత్రి త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకించడానికి బదులు (అన్ని రాష్ట్రాలలోను దానిని ఒకే విధంగా అమలుపరిచిన పక్షంలో) ఆమోదించాలి. హిందీ భాషా రాష్ట్రాలలో మూడో భాషగా తమిళం లేదా మరేదైనా దక్షిణాది భాషను బోధించేందుకు సిద్ధమైతే తమిళనాడు పాఠశాలల్లో కూడా హిందీని ప్రవేశపెట్టేందుకు స్టాలిన్ అంగీకరించాలి. అట్లా కాకపోతే ఆంగ్లం, తమిళంతో పాటు (హిందీ రాష్ట్రాలు మూడో భాషగా సంస్కృతంను బోధిస్తున్నట్టు) ప్రాచీన తమిళంను మూడో భాషగా ప్రవేశపెట్టవచ్చు.

అటువంటి చర్య త్రిభాషా సూత్రానికి సంబంధించిన ఒక వాస్తవాన్ని తేటతెల్లంగా ప్రకటిస్తుంది. ఆ సూత్రం నిర్దేశిస్తున్న భాషా వైవిధ్యాన్ని ఉద్దేశపూర్వకంగా ఉపేక్షిస్తుంది హిందీరాష్ట్రాలే కానీ, తమిళనాడు కాదన్నదే ఆ వాస్తవం. 1960ల్లో త్రిభాషాసూత్రంపై తొలి ఏకాభిప్రాయం కుదిరింది. హిందీ భాషా రాష్ట్రాలు మరో ఆధునిక భారతీయ భాష, ముఖ్యంగా ఏదైనా ఒక దక్షిణ భారతీయ భాషను బోధించాలన్నదే ఆ సార్వత్రిక సమ్మతి. ఆ ప్రకారం తొలుత ఉత్తర్‌ప్రదేశ్‌లో తమిళం, హర్యానాలో తెలుగు, బిహార్, రాజస్థాన్ మొదలైన ఉత్తరాది రాష్ట్రాల్లో ఇతర దక్షిణాది భాషలను బోధించేందుకు గట్టి ప్రయత్నాలే జరిగాయి. అయితే కొద్ది కాలానికే హిందీ రాష్ట్రాలు మూడో భాష నిబంధన అమలుకు ఒక దగ్గరి దోవను కనుగొన్నాయి. అది సంస్కృత భాషా బోధన! చాల ప్రాథమికంగా, యాంత్రికంగా భట్టీ వేయించడం ద్వారా ఆ పురా భాషను 'మూడో భాష'గా నేర్పించడం ప్రారంభమయింది అలా మరో ఆధునిక భారతీయ భాషను బోధించే అవసరాన్ని పూర్తిగా దాటవేశారు. నిజం చెప్పాలంటే త్రిభాషా సూత్రం ఒక అసమ ఒప్పందంగా పరిణమించింది: హిందీయేతర భాషీయులు హిందీని నేర్చుకోవడం తప్పనిసరి అయిందిబీ అయితే హిందీ భాషీయులు దక్షిణాది భాష నొకదాన్ని నేర్చుకునేందుకు సుహృద్భావపూర్వకంగా ప్రతిస్పందించలేదు. దీంతో దక్షిణ భారతావనిలో త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా రాజకీయ ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. ఉత్తరాది వారి దబాయింపును సవాల్ చేయవలసిన సమయమాసన్నమయింది.

## 'కుంభమేళాలో అసౌకర్యానికి గురైతే క్షమించండి'.. భక్తులకు మోదీ సందేశం

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు.

"ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం".

"ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. "ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా" అని మోదీ రాసుకొచ్చారు.

జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

## ముగిసిన 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు.. అత్యధికంగా పెద్దపల్లిలో పోలింగ్..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి గంటలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. 4 గంటల లోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం ఇచ్చారు. పెద్దపల్లిలో అత్యధికంగా 77.95 శాతం పోలింగ్ నమోదైంది. నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 90 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఉదయం నుంచి పోలింగ్?లో టీచర్లు భారీగా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలింగ్ 80 శాతం దాటింది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా 80 శాతం దాటింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్?లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నల్గొండ అర్జాల బావి దగ్గర స్ట్రాంగ్ రూంలకు బ్యాలెట్ బాక్సులు తరలించారు. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందగొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు క్యూ కట్టారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఒకట్రెండు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లతో పాటు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 15 జిల్లాలకు ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులను బుధవారం డిస్ట్రిబ్యూట్ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు.

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు స్పెషల్ క్యాజువల్ లీవ్ వర్తించే విధంగా వెసులుబాటు కల్పించారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీల్లో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు అనుమతి, వెసులుబాటు ఇవ్వడం గమనార్హం.

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 3,55,159 మంది ఓటర్లు ఉండగా, ఈ స్థానంలో 56 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే పోటీ నెలకొంది. ఇక మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ –టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ ఉంది.

## సీఎం రేవంత్ రెడ్డివి అంతులేని అబద్ధాలు..
# ఎమ్మెల్సీ కవిత ఫైర్

ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ హైడ్రా విధ్వంసం వల్ల దాని ద్వారా ఆదాయం 5800 కోట్లకు పడిపోయింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్దాలు చెబుతున్నారు. కేసీఆర్ విశాల హృదయం తెలవాలంటే ఎస్ఎల్బీసీ విషయంలో అర్థమవుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఈ ప్రాజెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టర్‌కు 100 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారు కేసీఆర్. కరోనా తర్వాత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేమంటే మళ్లీ 100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు. కానీ కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ పెట్టిన ఖర్చు 3890 కోట్లు. ఇంత ఖర్చు పెట్టి 11 కీమీ మేర టన్నెల్ తవ్విస్తే ముఖ్యమంత్రి అబద్దాలు చెబుతున్నారని కవిత మండిపడ్డారు.



సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారు. 8 మంది ప్రాణాలు చిక్కుకుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఉత్తరాఖాండ్‌లో టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి వాళ్లు ప్రాణాలతో బయటపడేవరకు అక్కడే ఉన్నారు. కానీ మన ముఖ్యమంత్రికి సోయి లేదు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదు. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రభుత్వం స్పందించలేదు. మెఘా కృష్ణా రెడ్డి కడుతున్న ప్రాజెక్టుల గురించి మాట్లావద్దన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. సుంకిశాల ప్రాజెక్టు మీద ఒకరు ఆర్టీఐ వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి జవాబు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది అని కవిత గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా%ౌ% కాంట్రాక్టర్లు ముఖ్యమా..? ప్రధానిని కలిసిన వెంటనే బీఆర్ఎస్ పని ఖతమని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికారు. మరి వీటన్నింటికి మా కుటుంబానికి, మా పార్టీకి సంబంధం ఏంటి..? ఇది కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై సీఎం కుట్ర పన్నడమే కానీ మరొకటి కాదు. సంబంధం లేని సంఘటనల గురించి ప్రధానిని కలిసిన తర్వాత సీఎం మాట్లాడారు. దీన్ని బట్టే కుట్ర జరుగుతున్నట్లు అర్థమవుతున్నదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## ఎస్ఎల్‌బీసీ ఘనటపై సీఎం బాధ్యతారాహిత్యం

మొదటిపేజీ తరువాయి

సొరంగం లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారని ఆదేవన వ్యక్తం చేశారు. వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైందేమోనని అనిపిస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారం ముఖ్యమా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కనీసం అక్కడికి వెళ్లి, ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారని ఆరోపించారు.తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, ఇతరుల మీద నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డికి పని చేతగాదని మండిపడ్డారు. 'ఆయనకు ఎలా పని చేయాలో తెలియకపోతే ఇతరులపై ఆరోపణలు చేయడం సులభంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. పదేళ్ల కిందటి ప్రాజెక్టు పనులను నిపుణులను, ఇంజినీర్లను సంప్రదించకుండానే మొదలుపెట్టారని విమర్శించారు. అదే ఇప్పుడు 8 మంది కార్మికులు టన్నెల్‌లోపల చిక్కుకోవడానికి కారణమైంది' అని కేటీఆర్ ఆరోపించారు. కార్మికులు టన్నెల్ చిక్కుకుని ఇన్నిరోజులవుతున్నా ఇప్పటిదాకా వారి ఆచూకీ కనిపెట్టలేకపోయారని, వారి బతికున్నారో మరణించారో కూడా ఎవరికీ తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డి ఇతరులపై నిందలు వేయడం మానుకుని పనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, మాటతీరు ముఖ్యమంత్రి లాగే ఉండాలని, చవకబారు మంత్రి లా ఉండకూడదని అన్నారు.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు సీఎం రేవంత్ నిరూపించాలి: కిషన్‌రెడ్డి సవాల్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ బుధవారం వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

"సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?" అని కిషన్‌రెడ్డి నిలదీశారు.

**సీఎం రేవంత్ ఏమన్నారంటే..**

"మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## యాదగిరిగుట్టలో మార్చి 1 నుంచి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. మార్చి 9న దివ్యవిమాన రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కల్యాణాలు, హోమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# సెల్లు వ్యాధి విముక్తి కొరకు

# సెల్బంధ విమోచన వ్రతం

ఫన్నీ వింగ్, కరపత్రం

**ఈ కలియుగంలో మనిషిని పట్టి పీడిస్తున్న సెల్ ఫోన్ కబంధ హస్తముల నుండి విముక్తి కొరకు చేయదగిన వ్రతం.**

**- కావల్సిన పదార్థాలు**

ఖరీదైన ఆండ్రాయిడ్ సెల్,ఐ ఫోన్, ట్యాబ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ డివైస్ లు,ఇంటర్నెట్ ప్లాన్

**ఆచరించ దగిన రోజులు**

365 రోజులలో ఏ రోజైనా సరే

**ఆచరించదగిన వారు**

మొబైల్ బాధితులు,పిల్లలు,పెద్దలు.ఆడా మగ.ముసలి ముతకా.అన్ని కులముల వారు.అన్ని మతముల వారు.అన్ని ప్రాంతములు,అన్ని దేశాల వారు.ఎవరైనా చేయవచ్చు.

**వ్రత ఆచారం**

ఉదయమునే స్నానాధికములు ముగించుకొని ఖరీదైన ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్‌ని తీసుకొని ఒక బంగారు లేదా వెండి లేదా ఇత్తడి పాత్రలో ఉంచవలెను.
అథమం మట్టి పళ్లెమందు ఉంచాలి.

**ప్రారంభ మంత్రములు**

1. సెల్లాయనమః




2. బిల్లుతో జేబు చిల్లాయనమః
3. ఇల్లు గుల్లాయనమః
4. కొంప కొల్లేరాయనమః
5. సమయ చోరాయనమః
6. సంసార ధ్వంసినేనమః

అని సంకల్పం చెప్పుకుని
మీకు తోచిన అష్టోత్తర శతనామ మంత్రములతో చక్కగా పూజించి పారుతున్న ఏదైనా జీవ నదిలో వదలివేయవలెను.అట్టి పళ్ళెమునందు సత్తు నాణెములనుంచి ప్రవాహమునందు తర్పణం చేయవలెను.

**వ్రత కథ**

పూర్వం ద్వాపరయుగాంతమై కలియుగ ప్రారంభకాలమున మొబైలుష్మతీ రాజ్యమును సెల్భంజనుడు అను రాజు ప్రజానురంజకుడై పాలించుచుండెను.
ఆ రాజ్యమందు కలి, తన కలి ప్రభావమును చూపనెంచినవాడై సెల్ఫోనురూపుడై ఉద్భవించెను.
తొలుత ఆ సెల్లును జనులు కేవలం సంభాషణకు మాత్రమే ఉపయోగించుచుండిరి.
ఇట్లు మాత్రమే ఉపయోగించిన, తన కలి ప్రభావం కనపడకయుండుట గమనించిన కలి పురుషుడు తన దుష్టాంశలైన ఇంటర్నెట్, ఆండ్రాయిడ్‌లను మొబైల్‌నందు ప్రవేశపెట్టి వాని జడలగు యాప్‌లను లెక్కకు మిక్కిలిగా విస్తరింపచేసెను.
అట్టి యాప్‌లలో వాట్సప్, ఫేస్‌బుక్‌లాంటి వాటికి వ్యసనపరులై జనులు నిస్తేజస్కులైరి. ఈ సమాజ తిరోగమనమునకు కారణమైన కలినెట్లు నిలువరించవలెనని మిక్కిలి దుఃఖితుడైనాడు.
లోక కల్యాణ కాంక్షా తత్పరుడైన నారదమునీంద్రులు ఏతెంచి ఆ రాజు చింతాక్రాంతుడగుటకు కారణమును తెలిసికొనినవాడై సెల్లు కలి నిర్మూలనము దుఃస్సాధ్యమనియు, సెల్లును నిలువరించుటకు ఆచరింపదగు ఏకైక సెల్బంధ విమోచన వ్రతంగూర్చి నొక్కినొక్కి వక్కాణించెను.


**ఈ వ్రతమాచరించిన జాతి వికాసమును పొందునని ఆశీర్వదించి మరలిపోయెను**

**ఫలశ్రుతి**

ఈ కథ విన్నను, చదివినను సెల్ వ్యామోహం నుంచి ముక్తి కలిగి బ్రహ్మమును నెరుంగుదురు.ఈ వ్రత కథ సెల్లు రోగ పీడితులనుండి గ్రహించబడినది.ఈ వ్రత విధానం ఎవరి నుండి ఎవరికి పంపించబడినను,గ్రహించిన వారికి సకల శుభాలు కలుగును.ఈ వ్రత కల్ప విధానం 10 వాట్సప్ గ్రూపులకు పంపిన వారికి 2 రోజులలో శుభవార్త అందును.

# 11మంది రాజకీయ ఖైదీలతో జరిగిన సంభాషణపుస్తకావిష్కరణ

**కరపత్రం దినపత్రిక ప్రతినిధి. ఫిబ్రవరి 27**
గొప్ప రచయిత నీతా కోహ్లాట్కర్ రచించిన ది ఫీరేడ్ : కన్వర్షషన్స్ విత్ 11 పొలిటికల్ ప్రైజనర్లు (భయం: పదకొండు మంది రాజకీయ ఖైదీలతో జరిగిన సంభాషణ) అనే పుస్తకావిష్కరణ గురువారం ముంబైలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా జస్టిస్ బి.ఎన్. శ్రీకృష్ణ, సీనియర్ న్యాయవాది ఆస్పీ చినోయ్, నాటక రచయిత, దర్శకుడు రాము రాంనాథ్ హాజరై మాట్లాడారు. సభకు వ్యాఖ్యాతగా సనోబర్ కేశ్వర్ చేశారు. మహారాష్ట్ర భీమ కోరేగావ్ ఘటనలో అరెస్టయిన అనేక మందిలోని 11మంది ఖైదీల సంభాషణను పుస్తక రూపంలో తీశారు. ఈ సందర్భంగా రచయిత నీతా మాట్లాడుతూ ఖైదీలు జైలులో మొదటి రాత్రి నుంచి వారి అత్యంత కష్టతరమైన జీవనం ప్రారంభం మౌతుందని "ది ఫియర్డ్ :11మంది రాజకీయ ఖైదీలతో కొన్ని సందర్భాల్లో వారి ప్రియమైన వారితో చేసిన ఇంటర్వ్యూలను ఒకచోట చేర్చాననిన్నారు. ఐతే ఇందులో ఆమె దేశమంతటా పలు జైళ్ల గోడల మధ్య







ఇంటర్వ్యూ చేసిన వారి రోజువారీ జీవితాలను హైలైట్ చేశారు. భారతీయ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న వేలాది మంది అండర్ ట్రయల్‌కు గురై తీవ్ర అన్యాయానికి గురైన దాఖలాలు న్నాయన్నారు. ఈరోజు దేశ రాజకీయ జీవితంలో ప్రజల అసమ్మతి"ని అణచివేయడంపై తక్షణ దృష్టి పెట్టాలని వక్తలు కోరారు. జైలు ఖైదీలు అనుభవించిన స్థలం, పరిశుభ్రత, వైద్యం, కనీస హక్కుల లేమి, ఆహారానికి సంబంధించిన దౌర్భాగ్య పరిస్థితులను బయటకు తీసిన ఆమెను కొనియాడారు. మరోవైపు జర్మనీ నాజి హిట్లర్ వ్యవహరించిన తీరు నేడు మన దేశ రాజకీయ ఖైదీలపై, సామాన్య జనంపై రాజ్యం క్రూరంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ పుస్తకం ద్వారా నేర్చుకునేది పీడిత జనం అసమ్మతి వ్యక్తపర్చాలి, అన్యాయానికి విరుద్ధంగా నిలబడాలాంటూ మేధావులు వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలవేళ పోలీసుల అత్యుత్సాహం...

- బిజెపి నాయకులతో వాగ్వాదానికి దిగిన రూరల్ సీఐ ...
- పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ప్రముఖ పత్రికల జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన స్థానిక రూరల్ సీఐ కిషోర్ ...
- ఓపిక ఉంటే ఓటు వేయండి ..లేకుంటే వెళ్ళండి...
- నైరాశ్యానికి లోనైనా జర్నలిస్టులు ,పట్టభద్రుల ఓటర్లు ....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట బీ ఫిబ్రవరి 27**
కంచె చేను మేసిన చందంగా తయారైంది జమ్మికుంట పోలీసుల వ్యవహార శైలి !? .శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన పోలీస్ వ్యవస్థ తమ విధులను మరిచారో ఏమో కానీ ఓటర్లకు సర్ది చెప్పేది పోయి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ప్రముఖ పత్రికల జర్నలిస్టు ఓటర్ల పై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఓపిక ఉంటే ఓటు వేయండి లేకపోతే నిష్క్రమించండి అంటూస్థానిక రూరల్ సీఐ కిషోర్ దురుసుగా మాట్లాడడంతో ప్రముఖ పత్రికలకు చెందిన పలువురు జర్నలిస్టులు నిచ్చష్టులై చూడడం విస్మయానికి గురిచేసింది .ఉదయం నుండి మందకోడిగా సాగిన ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఒక్కసారిగా పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవడానికిరావడంతో జమ్మికుంట డిగ్రీ కళాశాల లో క్యూ లైన్ లో సుమారు నాలుగు గంటల పాటు నిరీక్షించడం జరిగింది .ఓటు హక్కు వినియోగించుకోవడానికి మహిళా ఓటర్లు తమ చంటి పిల్లలను ఎత్తుకొని ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్ లో నాలుగు గంటల పాటు నిలబడడంతో పిల్లల రోదనలు మిన్నంటాయి .ప్రముఖ పత్రికకు చెందిన ఒక జర్నలిస్టును స్థానిక రూరల్ సీఐ వెనుకకు జరుగుమంటూ తొసి వేసే క్రమంలోవెనుకనున్న వారిని జరిపితే మేము కూడా కాస్త జరుగుతామని బదులివ్వగా ఓపిక ఉంటే ఓటు వేయండి లేకపోతే బయటికి వెళ్ళండి అంటూ స్థానిక రూరల్ సీఐ దురుసుగా ప్రవర్తించడంపై జర్నలిస్టులు మనస్థాపానికి గురయ్యారు .ఒకే ఒక బూతులో మహిళ ,పురుష పట్టభద్రులకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉండడంతో తీవ్ర జాప్యం జరిగింది ఎందుకు ఇలా జరుగుతుందని ,నాలుగు గంటల సమయం సమీపిస్తున్న పోలింగ్ బూత్ ముందు దారులు తీరి ఓటర్లు క్యూ లైన్ లో ఉన్న కూడా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించడంతో మీకేమైనా తలతిక్క ఉందా ,తలకాయ పనిచేస్తుందా అంటూ సీనియర్ జర్నలిస్టులు అని కూడా చూడకుండా ప్రవర్తించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .సమయం గడుస్తున్నా కొద్దీ ఓటర్ల క్యూలై పెరుగుతుంటే స్థానిక తహసిల్దార్ రమేష్ బాబు ,స్థానిక సీఐ వరంగల్ టి రవి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తుంటే స్థానిక రూరల్ సిఐ మాత్రం తనకు సంబంధం లేని విషయంలో తల దూర్చిఓటర్ల పై జూలు చూపించడం పోలీసుల అత్యుత్సాహనికి నిదర్శనం .ఉన్నతాధికారులు స్పందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సిన చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టులు ,పట్టభద్రుల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు .

**బిజెపి నాయకులతో వాగ్వాదం ....**
జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో పోలీసులకు, బిజెపి నాయకులకు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. పోలింగ్ చీటీలు మీరు ఎట్లా పంచుతున్నారని, ఇక్కడ ఉండవద్దని బిజెపి నాయకులకు రూరల్ సీఐ కిషోర్ తెలిపారు.

# రామగిరి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 27.**



రామగిరి మండలంలో గురువారం పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి.రామగిరి మండలం,రత్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ ముగిసేసరికి పట్టభద్రులది 1278 కి గాను 901 పోలింగ్ జరిగినట్టు,టీచర్స్ ఓట్లకి 42 కి గాను 36 పోలింగ్ జరిగినట్టు మండల ఎలక్షన్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి తెలియజేశారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఉదయం మందకోడిగా సాగిన మధ్యాహ్నవేళలో ఓటర్లు భారీగా వచ్చారు.కంపార్ట్మెంట్ ఒకటే ఉండడం గమనించిన ఎమ్మార్వో పి.సుమన్ సమయం తక్కువగా ఉండడం వల్ల రెండవ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేశారు.ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఏసీపీ మడత రమేష్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్, రామగిరి ఎస్సైచంద్రకుమార్ మరియు ఎస్ఐ దివ్య, ఎఎస్ఐ ఈదునూరి స్వామి,సిబ్బంది,అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

# మోగిపురుగు నియంత్రణ కోసం క్షేత్ర ప్రదర్శన

**- బేయర్ కంపెనీ వారి బికోటా తో సాధ్యం**
**- హర్షం వ్యక్తం చేసిన కంపెనీ ప్రతినిధులు, రైతులు**
**కరపత్రం-చెన్నారావుపేట:**




వరిలో మోగి పురుగు నియంత్రణ,పిలికలు,వేరు వ్యవస్థ అభివృద్ధి డియర్ బి కోటా తో సాధ్యమని బేయర్ ప్రతినిధులు అన్నారు.వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, అక్కలచెడ గ్రామం లో బేయర్ నూతన ఉత్పాదన అయినటువంటి బి.కోటపై క్షేత్ర ప్రదర్శన చేశారు.ఈ క్షేత్ర ప్రదర్శన కి సుమారు 100 మంది రైతులు వచ్చారు.ఈ క్షేత్ర ప్రదర్శనలో రైతు వారి పద్ధతి,అదేవిధంగా బాయర్ కంపెనీ వారి బికోట వాడిన పద్ధతినీ పరిశీలించారు.రైతులు నేరుగా పొలం లోకి దిగి,బికోట వాడిన పొలంలో మోగి పురుగు లేదని,పిలికలు అధికంగా అభివృద్ధి చెందాయని, పచ్చదనం ఉందని ,దృఢమైన వేరు వ్యవస్థ ఉందని చెప్పారు. ఈ కొత్త ఉత్పాదన వస్తున్నందున మోగిపురుగు నియంత్రణ బాగుందని రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఇదే సమయం లో బికోట ఎకరానికి 5 కిలోలు మరియు బికోట పనిచేయు విధానం పై కంపెనీ ప్రతినిధులు పి.శ్రావణ్ కుమార్ మరియు డా.రంగా రావు వివరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ టి . ఆశోక్ రెడ్డి,పి.నారాయణ రెడ్డి, సి.సి.యం జి. సతీష్,శివేష్ తో పాటు బాయర్ సీడ్ ప్రొడక్షన్ టీం కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి "**
జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఈనెల 27, 28 తేదీల్లో రెండు రోజుల వేడకలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ప్రజలకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని సైన్స్ సంబంధిత కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమంలో వివిధ సమావేశాలు, పోటీలను నిర్వహిస్తున్నారు. సీసీఎమ్‌బీ మాజీ డైరెక్టర్, ఎస్.ఎస్. భట్నాగర్ పురస్కార గ్రహీత డా.చింతకగిరి మోహన్‌రావు, ఐసీఎమ్ఆర్, జాతీయ పోషకాహార సంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ శశికిరణ్ బొయిండాల,ఎండీ, ఎఫ్ఎఎంఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శాస్త్రీయ పరిశోధన-అభివృద్ధి సంబంధిత ప్రాజెక్టుల ప్రదర్శనను, పుస్తక ప్రదర్శనను వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.చింతకగిరి మోహన్ రావు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గురించి, వర్ణపటశాస్త్రంలో దాని ప్రభావం గురించి విద్యార్థులకు వివరించారు, కాంతిపుంజం పదార్థ అణువుల గుండా విక్షేపం చెందినప్పుడు దాని తరంగదైర్ఘ్యంలో వచ్చే మార్పుల ఆధారంగా రామన్ ఈ దృగ్విషయాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఆకాశం, సముద్రం నీలం రంగులో కనిపించడానికి, వాటిపై పడి విక్షేపం చెందిన కాంతి తక్కువ తరంగదైర్ఘ్యం గల నీలం రంగు కాంతిని వెలువరచడమే కారణమని వివరించారు.డా.శశికిరణ్ బొయిండాల మాట్లాడుతూ రోజువారీ అలవాట్ల వెనక గల సైన్స్, వాటి దీర్ఘకాలిక ప్రభావాల గురించి వివరిస్తూ అనేక ఆరోగ్య సమస్యలను ప్రస్తావించారు. సరైన పద్ధతిలో వంట చేయడం ద్వారా ఆహారంలోని పోషకాలను ఎలా పరిరక్షించవచ్చు, తద్వారా ఆరోగ్య సమస్యలను ఎలా తగ్గించుకోవచ్చో బిర్యానీ వంటకాన్ని ఉదాహరణగా తీసుకుని విద్యార్థులకు వివరించారు. పేద కుటుంబాల్లో తల్లి సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల తక్కువ బరువుతో పిల్లలు జన్మిస్తున్నారని పేర్కొన్న ఆయన, చిన్న వయస్సులో గుండెపోటు మరణాలు పెరగడానికి ఇదీ ఒక కారణమని తెలిపారు. అధికంగా ప్రాసెస్ చేసిన, తక్కువ పీచు గల ఆహారం తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ఆఫ్రికావాసులతో పోలిస్తే ఆసియా దేశాల ప్రజల్లో పెద్దపేగు క్యాన్సర్ ఎక్కువగా విస్తరిస్తోందన్నారు.ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా శ్రీ పుణ్యకీర్తి స్వాగత నృత్యం, సైన్స్ విశిష్టత గురించి హకీంపేట సీఆర్పీఎఫ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి.ఈ శాస్త్రీయ పరిశోధన-అభివృద్ధి ప్రదర్శనల్లో సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సీడీఎఫ్‌డీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ ), సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) వంటి ప్రముఖ సంస్థలతో పాటు జెంట్రిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నెక్ట్స్ స్కిల్స్ 360, మేకర్స్ వర్స్ వంటి అంకురసంస్థలు సైతం పాల్గొన్నాయి. నేషనల్ బుక్ ట్రస్ట్, జనవిజ్ఞాన వేదిక, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన అలాగే ఇక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మానకొండూర్ లో ఓట్లేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దంపతులు...

**– ఎమ్మెల్సీ ఎన్నికల సర్వేని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే సత్యనారాయణ...**

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 27**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డాక్టర్ అనురాధ దంపతులు గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూరు మండలంలో పచనూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ దంపతులు మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో సతీసమేతంగా ఓటు వేశారు. ఓటు వేసేందుకు ఉదయమే డాక్టర్ కవ్వంపల్లి తన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పట్టభద్రులైన ఓటర్లతో కలిసి క్యూ లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పోలింగ్ సరళిని పరిశీలించారు. వివరాలను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ ఆవరణ బయట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ తీరుపై చర్చించారు. పట్టబద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పార్టీశ్రేణులకు సూచించారు.

మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, రామిడి శ్రీనివాస్,






మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేశ్, సహదేవ్, మహేందర్, ఓదెలు, తిరుపతిరెడ్డి అజహర్, మహమూద్,. రామిడి తిరుపతి, దేవయ్య, బాపురావు, శ్రీనివాస్ గౌడ్, తోట శ్రీనివాస్, మాడిశెట్టి రాజయ్య, బుర్ర శ్రీనాథ్, బుర్ర శ్రీధర్, సుభాష్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో...

శంకరపట్నం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట పార్టీశ్రేణులతో ఎమ్మెల్యే పోలింగ్ తీరును సమీక్షించారు. పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా చూడాలని వారికి సూచించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారు తిరుపతి, గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఇషాముద్దీన్, అజయ్ , షారుఖ్ ,బొంగోని శ్రావణ్, పూరెళ్ల ప్రశాంత్, శ్రీధర్, బాడిస కృష్ణకాంత్, జంపయ్య, జంగిలి సంపత్ ,సంతోష్, పడాల తిరుపతి, తాటికొండ సదానందం, గండికోట రవి, రాజయ్య, శ్రీకాంత్, కవ్వ పద్మ,శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, పచ్చుమట్ల కొమురయ్య తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎం.డీ కాలనీలో...

తిమ్మాపూర్ మండలానికి సంబంధించి ఎల్.ఎం.డీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింజ్ జరుగుతున్న తీరు, సరళిని ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణ బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని, అంతేకాకుండా పోలింగ్ ముగిసే వరకూ అప్రమత్తంగా ఉండాలని వారికి సూచనలు చేశారు.

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొండల్ రావు, తమ్మనవేణి రమేశ్, ఎంఏ సమద్, ఆశిక్ పాషా,లక్ష్మణ్ రావు, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గన్నేరువరంలో...

గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి, పోలింగ్ శాతం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి తగు సూచనలు చేశారు. గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, మాతంగి అనిల్, శ్రీధర్ రెడ్డి, అనంతరెడ్డి, సంగు వేణు, కటకం తిరుపతి, బి.సంపత్ రెడ్డి, నవీన్, నర్సింహారెడ్డి, బొడ్డు సునీల్,స తిప్పర్తి పరిపూర్ణచారి, దొడ్డు మల్లేశం, డి.అనిల్, జె.మహేందర్,నక్క తిరుపతి, మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

బెజ్జంకిలో. ..

బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నారెడ్డి తదితరులతో మాట్లాడుతూ తగు సూచనలు చేశారు.

## పహాడి షరీఫ్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధింపు

**కరపత్రం రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 27**



పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన సోదరుడితో కలిసి వీధిలో ఆడుకుంటున్న ఒక మైనర్ బాలుడితో అసహజ రీతిలో, ఒక వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన Cr.NO 521/2019 కేసులో నిందితుడు మొహమ్మద్ ఇద్రీస్ S/O అబ్దుల్ ఘనీ, వయస్సు: 24 సం, వృత్తి: కుక్ R/o వాడి–ఇ– ముస్తఫా, జల్పల్లి, బాలాపూర్( మ), రంగారెడ్డి జిల్లా వాసిని దోషిగా నిర్ధారించడం జరిగింది. పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో U/S 377 IPC, Sec 8 ఆఫ్ పోక్సో చట్టం మరియు పహాడి షరీఫ్ స్టేషన్ SC NO 95/2021, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి ఈ రోజు అనగా 27/02/2025 తేదీన నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ.15,000/– జరిమానా విధించబడిందిలి మరియు బాధిత బాలుడికి రూ.3,00,000/– పరిహారం అందించబడింది.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీమతి సునీత మరియు డి.రఘు వాదనలు వినిపించారు.

## పంతాటి రవీందర్ తిరుమల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బొమ్మల గుడి శివాలయంలో అన్నదానం..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 27,**

జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పంతాటి రవీందర్ తిరుమల దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండగా వీరి పెళ్లి రోజు సందర్భంగా సుమారు 200 మందికి నిరుపేదలకు అన్నార్థలకు అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పంతాటి రవీందర్ తిరుమల



దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంశాన్ని సురేష్ . పాకాల రవీందర్ రెడ్డి.



అయితే రమేష్. మురళి శ్రీనివాస్. పంతాటి అరవింద్.చా.కినపల్లి తిరుపతి ఏ బి సి రమేష్. ఎండి కాజా ఖాన్. సతీష్. నీల నాగరాజు. కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా దుర్గామాతకు బోనాలు సమర్పిస్తున్న జిన్నారం మహిళలు

**– దప్పు చప్పులతో శివసత్తుల విన్యాసంతో అంగరంగ వైభవంగా కొనసాగిన దుర్గామాత ఆలయ పూజలు**

**– ప్రతి సంవత్సరం దుర్గామాతను శోభాయానంగా అలంకరించి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ**

**కరపత్రం సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 27, ఉమ్మడి మెదక్ జిల్లా**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో అతి పురాతనమైనటువంటి మహిమగల దుర్గామాత దేవాలయాన్ని జిన్నారం గ్రామ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు నూతన దుర్గామాత గుడి నిర్మాణం చేసి ప్రత్యేక పూజలతో అత్యంత శోభాయానంగా జాతర నిర్వహిస్తూ నేడు శివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు బోనాలు తీసుకొని దప్పు చప్పులతో



శివసత్తుల విన్యాసాలతో ఏర్పుల వారి దండకాల తో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరిన కోరికలు నెరవేరాలని మహిళలు అమ్మ వారిని వేడుకోవడం జరిగింది,అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ పురాతమైనటువంటి మహిమగల మా గ్రామ దేవత దుర్గమ్మ తల్లినీ కొలుచుకోవడం, ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా ఉగాది సందర్భంగా దసరా సందర్భంగా పలు హిందూ పండుగల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జిన్నారం గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాతరను కొనసాగిస్తున్నామని అమ్మవారు కరుణాకటాక్షాలతో ప్రజలందరినీ సంతోషంగా ఉండే విధంగా చూడాలని కోరుకుంటూ భవిష్యత్తులో కూడా ఈ ఉత్సవాలను మరింత గొప్పగా నిర్వహిస్తామని ప్రజల ఆదరణ ఉండాలని పిల్లా జెల్ల సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామన్నారు.

## నల్లగొని వీరయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకులు...

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, ఫిబ్రవరి 27.**



వీణవంక మండలం ఎల్బక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లగోని వీరయ్య గౌడ్, కుంభమేళలో పాల్గొని , తిరుగు ప్రయాణంలో నిర్మల్ జిల్లా,ఆర్మూర్ పట్టణ మార్గమధ్యంలో మంగళవారం ఉదయం 2 గంటలకు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా, గురువారం విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల రాములు గౌడ్ , జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ లు, వీరయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గౌడ సంఘానికి కృషిచేసిన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని, తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం తరపున కుటుంబానికి సహా సహకారాలు అందిస్తామన్నారు. ఈ పరామర్శలో చల్లూరు మాజీ సర్పంచ్ జక్కు నారాయణ గౌడ్, దూలం సోమయ్య గౌడ్, నల్లగొని రాజారాం గౌడ్, నల్లగొని శ్రీనివాస్ గౌడ్, నల్లగొని శంకర్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..

**– మధ్యాహ్న సమయంలో పోటెత్తిన ఓటర్లు...**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, ఫిబ్రవరి 27.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నిర్వహించిన ఉమ్మడి మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగగా,వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో 344,345,175 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయగా, ఉదయం పూట కొంత మందకోడిగా సాగిన ఎలక్షన్, ఒకేసారిగా మధ్యాహ్న సమయంలో పట్టణాల




నుండి గ్రాడ్యుయేట్స్ రావడంతో, గంటకు పైగా క్యూలైన్ లో వేచి యుండి ఓటు వేశారు.ఉదయం 345 బూత్ లో 8 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా, 22 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది.వీణవంక లో మొత్తం మూడు బూతుల్లో 65 శాతం ఓటింగ్ జరిగింది. ఉదయం వేళలో జమ్మికుంట రూరల్ సిఐ కోరే కిషోర్ పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు.వీణవంక మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల శాంతియుతంగా జరగడానికి , వీణవంక ఎస్సై తోట తిరుపతి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక బంధవస్తు చేపట్టారు.